THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

31 & 322

Regd. No. M, 1113 సంపుటం 39. సంచిక 162 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 12-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

సంప్రతింపులు ముగించుకొని జెనీవానుండి నాయకులు

కుల తిరుగు ప్రయాణం

ఫలితంపై త్వరలో భద్రతామండలికి గ్రహం నివేదిక సమర్పణ

కాశ్మీర్ సైనికోద్వాసనపై ఇరు పక్షాలకూ సమాధానం కుదరనట్లే

జెనీవా, సెప్టెంబరు 10 : జెనీవాలో ఆఖరి సారిగా ఇండియా పాకిస్తాన్ ప్రతినిధి వర్గాల మధ్య సమష్టి సమావేశం కాశ్మీర్ సమస్యను పురస్కరించుకొని, ఇవ్వాళ రాత్రి జరిగింది.

ఈ సమావేశం అనంతరం ఒక అధికార ప్రకటన వెలువడింది. అందులో డా॥ ఫ్రాంక్ గ్రాహాం ఈ జెనీవా సమాలోచనలను గూర్చి ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా భద్రతా మండలికి ఒక నివేదికను సమర్పించగలరని వ్యక్తం చేయబడింది.

ఈ సమావేశం జరగడానికి ముందు శ్రీ గోపాలస్వామి అయ్యంగారి సలహాదార్లలో ఒకరైన శ్రీ వి. శంకర్, డా॥ గ్రహాం ప్రధాన కార్యదర్శి ఎం. ఏ. మారిస్‌ను, పాకిస్తాన్ ప్రతినిధివర్గం కార్యదర్శి మహమ్మద్ ...

గానకళాభివృద్ధి: రేడియో కేంద్రాల బాధ్యత

కేంద్ర మంత్రి కేస్కార్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : "ఆల్ ఇండియా రేడియో ఉన్నత సంగీత ప్రమాణములను నెలకొల్పి, అవి తగ్గకుండా చూచి, కాలక్రమేణ ఈ ప్రమాణాలు మరింత ఉన్నతింగా వృద్ధిచేయ్యాలు చూడాలి. ...

పెకింగు శాంతి సమావేశం

ఆస్ట్రేలియానుంచి ఎప్పుడూ పోరు

గాంధీజీ 'సైకిల్ తొక్కిన' సందర్భాలు

'హరిజన్' సంపాదకుని ఆభురు వ్యాఖ్యానం

సమితి సభ్యత్వమునకు జపాను దరఖాస్తు

సోవియట్ అభ్యంతరము.

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 10 : జపాను, లిబియా, ఇండో చైనీస్ రాజ్యాలయిన లావోస్, కాంబోడియా వియట్ నాములు సమితి సభ్యత్వమునకై పెట్టిన దరఖాస్తులను యిప్పుడే అంగీకరించగూడదని, వాటిని యింకా బాగా పరిశీలించాలని సోవియట్ రష్యా నేడు కోరింది. ఈ రాజ్యాల దరఖాస్తులను సభ్యత్వసంఘానికి నివేదించాలని రష్యన్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ సూచించాడు.

కొమిల్లా ప్రత్తిపై ఎగుమతి పన్ను రద్దు

కరాచీ, సెప్టెంబరు 10 : కొమిల్లా రకాల ప్రత్తి మీద ఎగుమతి పన్నును పాక్ ప్రభుత్వం రద్దు చేయడమే గాక, యితర రకాల ప్రత్తిమీద విధించే పన్నులను సగానికిసగం తగ్గించింది. దీనితో పాటు ప్రత్తి విషయంలో వాయిదా వ్యాపారం చేసుకో డానికి పూర్వం పెట్టిన నిషేధాన్ని యిప్పుడు ఈ ప్రభుత్వం తొలగించి వేసింది.

పాక్ ప్రభుత్వం ఈవిధానం రేపటినుంచి అమలులోకి వస్తుంది. కరాచీ ప్రత్తివ్యాపారులు ఈ ప్రభుత్వం ప్రకటనను హర్షించారు.

కృష్ణలో మరణించిన ఇంజనీర్ల శవాలు : ఆనకట్ట సమీపంలోనే ధొరికినవి

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 11 : మంగళవారం సాయంత్రం పడవ తల్లక్రిందై కృష్ణలో మునిగి చనిపోయిన పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు వేపా కృష్ణమూర్తి, ఆయన బావమరది మెకానికల్ ఇంజనీరు ఏ. ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. కృష్ణమాచారిగార్ల శవములు, ఈవాళ, అవతలిగట్టున ఆనకట్ట సమీపంలో సీతానగరం గుడివద్ద దొరికాయి.

మధ్యాహ్నం 2-30 గంటలకు ఆనకట్ట సూపరింటెండు సీతారామయ్య వర్కుషాపు వర్కరు వెంకటేశ్వరరావుగారల శవములు, ఆనకట్టకు దిగువ 8 మైళ్ళ దూరంలో దొరికాయి. ఈ ముగ్గురు ఇంజనీర్ల శవాలను ప్రభుత్వ మర్యాదలతో, యీ సాయంత్రం అంత్యక్రియలు జరిపారు. కృష్ణమూర్తిగారి తండ్రి (70 సంవత్సరాలవృద్ధుడు) కుమారునికి అంత్యసంస్కారాలు జరిపారు.

మొట్టమొదటగా వేపా కృష్ణమూర్తిగారి శవం దొరికింది. శవాన్ని వారి యింటికి పంపారు.

కృష్ణా డెల్టాకు ఆనకట్ట గండి వల్ల రానున్న ప్రమాదం నుండి రక్షించా ...

సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వేపా కృష్ణమూర్తి

ఆళవందార్ హత్యోదంతం : నగరంనుండి పరారీ జన మళయాళీ దంపతులు

బొంబయిలో 'పణిక్కర్' అరెస్టు

హత్యానేరాన్ని ఒప్పుకొని కారణాలను వివరిస్తూ బొంబయికోర్టులో ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 11 : తలలేని మొండెం, మొండెం లేని తల సంబంధించిన కేసులో శ్రీ పి. ప్రభాకర పణిక్కర్ అనేవాణ్ణి బొంబాయిలో సీనియర్ క్రైమ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు జబ్బార్ అరెస్టు చేశారు.

...

బొంబయి కోర్టులో హాజరు

... హత్యచేసినట్లు మేజస్ట్రీటు ఎదుట ఒప్పుకొంటూ అట్టి హత్యజరగటానికి కారణమైన పరిస్థితులను వివరించిన మీదట మేజస్ట్రీటు 5000 రూపాయల ష్యూరిటీ మీద ముద్దాయికి బెయిలు యివ్వటానికి అంగీకరించగలమన్నారు.

... సదరు ఫౌంటన్ పెన్ వర్తకుడు తన భార్యను లోబరచుకో చూచాడని తనను కత్తితో కూడా బెదిరించాడని వెల్లడించాడు. యిట్లా తన్ను బెదిరించి లొంగ్చుకొట్టినందుకు ఆవేశింపట్టలేక తాను ఫౌంటన్ కలాల వర్తకుని హత్య చేసినాడని మీనన్ ఒప్పుకున్నాడు.

మేజస్ట్రీటు అడిగిన ప్రశ్నలకు జవాబుగా యుద్ధకాలంలో తను బర్మాలో సైన్యమునందు కెప్టెన్ హోదాలో నున్నానని తనకు మంచి హోదాలో గల బంధువులున్నారని చెప్పాడు. తన భార్య బొంబాయిలో ఆమె బంధువైన ఒక సైనికోద్యోగి యింట్లో నుండగా పట్టుకున్నారని ఆమెను ఆమె బంధువులు వెంబడి లేకుండా మదరాసు పంపవద్దని అతను విన్నవించుకున్నారు.

రూ. 5000 హామీ యిప్పిస్తే బెయిలు యిస్తామని లేకపోతే బొంబాయి పోలీసు అధీనంలో మదరాసు పంపుతామని మేజస్ట్రీటు అన్నాడు. (పి.టి.ఐ)

కొరియా యుద్ధఖైదీల సమస్య పరిష్కారానికి మెక్సికో పథకం

వాషింగ్టన్, సెప్టెంబరు 10 : కొరియాలో యుద్ధవిరమణ సమాలోచనలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించడానికి మెక్సికో నేడొక పథకాన్ని సూచించింది. ఈ పథకాన్ని అనుసరించి, తిరిగి తమ దేశాలకు పోవడం ఇష్టంలేని, కమ్యూనిస్టు యుద్ధఖైదీలను తటస్థదేశాలకు పంపి, యుద్ధ విరమణను కుదుర్చుకోవడం యోగ్యమని మెక్సికో భావిస్తున్నది.

ఇంతవరకు ఈ సమాలోచనలు ఈ ఖయిదీల అప్పగింతల సమస్య పురస్కరించుకొనే, పీట ముడిపడివున్నాయి.

ఈపథకాన్ని గూర్చి అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఆచిసన్ నేడు తన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రథమ పర్యాయం వెల్లడిచేశారు. తమ సేటుశాఖ ఇప్పుడు ఈ పథకాన్ని పరిశీలిస్తున్నదని తప్ప వేరే వివరాలను ...

నూనెతగాదా పరిష్కారం కాగలదని పర్షియా వర్గాల ఆశాభావం

బ్రిటిష్ సమాధానం కొరకు టెహరాన్ నిరీక్షణ

నెల్లూరుజిల్లా ఎం.ఎల్.ఏ.ల అరెస్ట్

144 సెక్షన్ ఉల్లంఘించినట్లు నేరారోపణ

న్యూస్ ప్రింట్ కంట్రోలు ఆర్డరు రద్దు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

అమెరికన్ డెమోక్రాటిక్ పార్టీలో చీలిక

తూర్పు-పశ్చిమ బెంగాల్ సరిహద్దునపాక్ సైన్య కేంద్రీకరణ

జాలా అంత్యక్రియలు

పాఠశాలల్లో ఆంగ్లభాషా బోధనకు కొత్త సెలబస్

(2-వ పేజీ చూడుడు)

(2-వ పేజీ చూడుడు)

(2-వ పేజీ చూడుడు)

ఆనకట్ట సూపరింటెండెంటు శ్రీ కొమ్మరాజు సీతారామయ్య.

గంటల పంచాంగం

నందననామ సంవత్సర భాద్రపద బ॥ నవమి 1952 సం॥ సెప్టెంబరు 12 శుక్రవారం న॥ నవమి రా 10-29 వ్య ఉ 6-38 వర్జ్యం ప 3-54 ల 5-40 కు.

13 దశమి సెప్టెంబరు 13 శనివారం 21 దశమి రా12-43 ఆకు ప 9-8 వర్జ్యం ఉ 10 39 ల 12-24 కు.

ఆంధ్రపత్రిక

నందన సం॥ భాద్రపద బ॥ నవమి

శుక్రవారం

జెనీవా సంప్రతింపులు

జెనీవా సంప్రతింపులు ముగిసినవి. రెండు వారాల పర్యంతం సాగిన ఈ సంప్రతింపుల ఫలితంగా కాశ్మీరు సైనికోద్వాసన సమస్యా పరిష్కారం కొంత తేలికైనట్లుకూడా కన్పించదు. యుద్ధవిరమణపరిహద్దుకు అవలవైపు పాకిస్తాన్ సేన ఎంత వుండాలి, ఈవలవైపున భారత సైన్యం ఎంత వుండాలన్నదే ప్రధాన సమస్య. ఈ ఒక్క విషయంపైనా సమాధానం కుదిరితే కాశ్మీరు సమస్య దాదాపు పరిష్కారమైనట్లే. ఈ సమాధానాన్ని సాధించడానికి మధ్యవర్తి ఫ్రాంక్ గ్రాహం దాదాపు ఒకసంవత్సరంగా ప్రయత్నిస్తున్నారు.

ఈ ప్రయత్నాల ఫలితంగా సమాధానం కుదరకపోయినా, ఇరు పక్షాలు తమ అధీనంలో వున్న కాశ్మీరు భాగంలో వుండవలసిన సైనికబలం విషయంలో పాకిస్తాన్, భారత ప్రభుత్వాలు తమపట్టు కొంతవరకు వదలిస్తూ వచ్చినవి. సైనికదళాలసంఖ్యను చాలా వరకు తగ్గించడానికి ...

సైన్యాన్ని కాశ్మీరుకు పంపడం జరిగిందని భద్రతా మండలి ఇంతవరకూ తీర్మానించ లేదు. ఆ విధంగా భద్రతా మండలి తీర్మానించి వున్నట్లయితే కాశ్మీరు సమస్య ఎన్నడో పరిష్కారం అయివుండేది. కాశ్మీరు విషయంలో పాకిస్తాన్, భారత ప్రభుత్వాల వాదనలు రెండూ సబబుగానే వున్నట్లు, ఇద్దరి వాదనలు న్యాయంగానే వున్నట్లు భద్రతామండలి భావిస్తూ వున్నంతకాలం ఎందరు మధ్యవర్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలితానికి రావు.

వివాదాస్పద విషయాలు ఒక్కొక్కటి సమావేశం జరగడంతో తగ్గుతూ వస్తూ వున్నవనీ, ఇలాగే సమావేశాలు జరుపుతూ వుంటే కొంతకాలానికి వివాదాలు పూర్తిగా తొలగిపోగలవని సమితి వర్గాల భావమైనట్లు కన్పిస్తుంది.

జెనీవాలో రెండు వారాలపైగా సంప్రతింపులు జరిగినవి. డా॥ గ్రాహం పాత ప్రతిపాదనల సవరించి, మార్చి కొత్త ప్రతిపాదనలుగా గోపాలస్వామి అయ్యంగార్, సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ గార్లతో విడివిడిగానూ జాయింటుగానూ సంప్రతింపులు జరిపారు.

ఒక దశలో భారత-పాకిస్తాన్ ప్రతినిధి వర్గనాయకులు, వారి సలహాదారులు గ్రాహం ప్రతిపాదనలపై ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ చర్చలు ప్రారంభమైనప్పుడు గ్రాహం ప్రయత్నం ఫలోన్ముఖమైనదనే భావం కలిగింది. కాని పర్యవసానంచూస్తే లోగడ జర్గిన సమావేశాల మాదిరే జెనీవా సమావేశం కూడా ముగిసినట్లు స్పష్టమౌతుంది. ఈ విధమైన సమావేశాలు, పాకిస్తాన్ ధోరణి, సమితి ప్రతినిధుల దృక్పథం మారనంత వరకూ ప్రయోజనం లేదని జెనీవా సంప్రతింపులు అనుమానానికి ఆస్కారంలేని విధంగా నిరూపించినవి. అంతకుమించి జెనీవా సంప్రతింపులవల్ల ప్రయోజనం కలిగినట్లు లేదు.

10రూ నోట్లుతయారు చేయడానికి యత్నం

రాజమండ్రిలో 5 గురి అరెస్టు, కొన్ని పరికరాలు రికార్డు పోలీసుల స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 9: స్థానిక స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టరు కె. అప్పారావుగారు మొన్న ఒక ఇంటిపై దాడిచేసి పదిరూపాయల నోట్ల ముద్రణకు ఉపకరించే పరికరాలను పట్టుకొని, 5 గురిని అరెస్టు చేశారు. వీరిపై కేసు పెట్టి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ కూలీల వేతనాలు

కేంద్రప్రభుత్వ విచారణ సంఘ నివేదిక

మదరాసు సెప్టెంబరు 10: మదరాసు రాష్ట్రంలో వ్యవసాయ పనివారలకు కనీస మజూరీల నిర్ణయం ఇంకా జరుగలేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిశీలనా భాగం యూనియన్ కార్మిక మంత్రివర్గపు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ పనివారల జీవన స్థితిగతులను గురించి పరిశీలన జరిపించింది. ఈ పరిశీలన వల్ల రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అమల్లో వున్న కవులు విధానము, మజూరీలు చెల్లించే పద్ధతులు, ఋణభారము, జీవన ప్రమాణము మొదలగు విషయాలకు సంబంధించి అమూల్యమైన భోగట్టా సేకరించబడింది.

రాష్ట్రంలోని వ్యవసాయ పనివారలకు కనీస మజూరీల నిర్ణయించి జీవన పరిస్థితిని అభివృద్ధి చేయుటకు అవసరమగు చర్యలను గురించి పరిశీలించుటకు ఈ పరిశోధన చేయబడింది.

ఈ పరిశోధన నిమిత్తం రాష్ట్రము ఏడు ప్రాంతములుగ విభజించబడి ప్రతిప్రాంతంలోని గ్రామాలనుండి 84 గ్రామాలు నమూనా పరిశోధనకు ఎంచబడినవి.

మొదటిప్రాంతంలో విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల మైదాన ప్రాంతం, పశ్చిమ గోదావరి, ...

వ్యవసాయ కూలీలను రెండు రకాలుగా విభజించవచ్చును. అది పాలేళ్లు, దినదినంలో మాత్రం పనిచేసేవారు. మొదటి తరగతి వారికి సాలీనా కట్టుబడిని గాని, పని వత్తిడి సమయం మూడు నెలకు నెలలకుగాని కట్టుబడి ఏర్పాటు వుంటుంది. రెండవ తరగతివారికి రోజుకు ఇంత అని గాని, పనికి ఇంత అని గాని ఇస్తారు. కట్టుబడి పాలేరు ఇంకో యజమానికి పనిచేయుటకు వీలు లేదు. పెద్దవారిని వ్యవసాయ పనులకు చిన్నవారిని గొడ్లను మేపుటకు వినియోగిస్తారు. గొడ్లసావిడీలను బాగుచేయుటకు, నేలికైన వ్యవసాయపనులకు ఒకొక్కప్పుడు ఆడవాళ్లనుకూడా కట్టుబడి పాలేర్లుగా పెట్టుకుంటారు. కట్టుబడిపనివాళ్లకు బట్టుబడిని ధాన్యంలోనే ఇచ్చి భోజనం, చెప్పులు దుప్పట్లుఇవ్వటమే గాక ఆచారంగా ఇచ్చే మామూళ్లను ధాన్యరూపంలో ఇస్తారు.

ఊడ్పులు, కోతలు, నూర్పిళ్లలో పనిచేసే తాత్కాలిక పనివారలకు రోజుకు ఇంత అని నిర్ణయించుకొని ఇస్తారు. నగదులోగాని ధాన్యంగా గానిమజూరీలు ఇస్తారు. కాని దున్నుట, గట్లు వేయుట, ఎరువు వేయుట, నాట్లు వేయుటకు మజూరీలను సాధారణంగా నగదులోనే ఇస్తారు. ...

జాంనగర్ దేశీయ వైద్య పరిశోధన శాల

—(౦)—

సలహాసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: జాంనగరులోని దేశీయ వైద్య పరిశోధన కేంద్ర సంస్థకు భారత ప్రభుత్వంవారు ఒక శాస్త్రీయసలహాసంఘాన్ని ఏర్పాటు చేశారు. మద్రాసు దేశీయ వైద్య పాఠశాల మాజీ ప్రిన్సిపాలు వైద్యరత్న డా. శ్రీనివాస మూర్తిగారు ఆ సంఘానికి అధ్యక్షులు.

శ్రీ సాకా వెంకట్రావు ఎన్నిక పిటీషను

హైకోర్టులో విచారణ

మదరాసు, సెప్టెంబరు 11: ...

ఇంగ్లీషుకు కొత్త సిలబసు

(1 వ పేజీ తరువాయి)

బ్రాడ్ కాస్టులుకు ఛార్జ్సు చేయబడ్డాయి. మొత్తమువీద ఇంగ్లీషు బోధనాపద్ధతులను వృద్ధిచేయుటకు ప్రారంభదశనుండి సముచితమయిన చర్యను నియమించుటకు ప్రతిపాదనలు శ్రద్ధవహించాలి.

పరభాష నేర్చుకొనుటలో మాటల కంటె నుడికారం చాల ముఖ్యము. ఇంగ్లీషు నేర్చుకొనుటలోకల సహజ బాధ తేలికపారుట, భోజనకు పరిమిత కాలనిర్ణయము వ్యాకరణ సంబంధమైన చిక్కులను కేంద్రీకృతి ...

మదరాసు రాష్ట్రంలోని సెకండరీ స్కూళ్లలో అనుసరించే ఇంగ్లీషు సిలబస్ ఈ వారం గెజెట్‌లో ప్రకటించబడింది.

డ్రాయింగ్ కోర్సు

ఈ వారం గెజెట్‌లోని అనుబంధం సెకండరీ స్కూలు చివ్వడియరీ జనరల్ కోర్సుకు సంబంధించిన డ్రాయింగ్ పెయింటింగ్ సిలబస్ మనూ ప్రకటించారు.

పాక్ సైన్య కేంద్రీకరణ

(1-వ పేజీ తరువాయి)

సరిహద్దు-కేంద్రాలకు ఎదురుగుండా, పాక్ బెలూచి రెజిమెంట్లు నిలవబడి ... సైన్యం రాగలదనికూడా తెలుస్తున్నది. ఈ సైన్యంలో పశ్చిమ పంజాబు సరిహద్దు రాష్ట్రంవారు ఎక్కువమంది వుంటారని తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో పాఠశాలలను ఇళ్లనుకూడా అధికారులు రిక్విజిషన్ చేశారు. పాకిస్తాన్ నుంచి ఇండియాకు వచ్చే ప్రతి ప్రయాణీకుణ్ణి ఆపాద మస్తకం శోధించిగాని వెళ్లనివ్వడం లేదు.

కృష్ణా ఆనకట్టదగ్గర ప్రమాదం

(1-వ పేజీ తరువాయి)

త్రం అంత్యక్రియలు జరుపబడినవి.

శవపేటిక పోలీసు సా ను వి ... కృష్ణాజిల్లా ఉద్యోగులు, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. శ్రీనివాసన్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. ఆర్. ... ఈ వాహనముందు రిజర్వు పోలీసు దళం నడిచింది.

మద్రాసు ప్రభుత్వ ఛీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటాచారిగారు తదితరులు శవపేటికమీద పుష్పమాలలు ఉంచారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారి నుండి వచ్చిన సంతాపసందేశాన్ని కలెక్టరు శ్రీ కె. శ్రీనివాసన్‌గారు చదివారు.

మరణించిన ఇంజనీర్ల జీవిత సంగ్రహం

శ్రీ వేపా కృష్ణమూర్తి: 1911 సంవత్సరంలో పాలకొండలో జన్మించి, ... తరువాత మద్రాసు గిండీ కళాశాలలో చదివి 20 యేట యింజనీరింగు పట్టము పొంది 21 వ యేట ప్రభుత్వ డిపార్టుమెంటులో చేరారు. ఇండియన్ ఇంజనీర్ల సర్వీసులో రెండవవారుగా వచ్చారు. ప్రభుత్వ సర్వీసులో చేరిన పృటనుండి చాల కాలమువరకు దక్షిణాదిన పని చేశారు. హైదరాబాద్ పోలీసు చర్య సమయంలో హైదరాబాదు ఛీఫ్ యింజనీరు పి. డబ్ల్యు. డి. శాఖ కార్యదర్శిగా నియమితులైయుండేవలసే మరల మద్రాసు ప్రభుత్వ సర్వీసులోనికి తిరిగివచ్చి, విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరుగా పనిచేస్తున్నారు.

పినతండ్రి శ్రీ వేపా అచ్యుతరావు పంతులుగారు డిప్యూటీ కలెక్టరుగా పనిచేసి రిటైరుఅయినారు. శ్రీ కృష్ణమూర్తిగారు శ్రీ కొంతి రామమూర్తిగారి మేనల్లుడు. ...

కృష్ణమూర్తిగారికి యిద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీ కృష్ణమూర్తిగారి అకాలమరణం తల్లి, తండ్రి, భార్య, పిల్లలతోపాటు బంధు మిత్రులకు, ఆంధ్రులకు తీరని నష్టం.

* * *

వేమవరపు శీతారామయ్యగారు 1921 సం॥లో గుంటూరు జిల్లాలో ...

మంత్రి రంగారెడ్డిగారి సానుభూతి

ఆంధ్రదేశంలో పరిశ్రమల స్థాపనకు అవకాశం

ఏజన్సీ ప్రాంతంలో లభించే వస్తుసంపదతో సాధ్యమని ఖనిజ పరిశోధనశాఖ సూచన

మదరాసు, సెప్టెంబరు 10: ఆంధ్ర దేశంలోని ఏజన్సీ ప్రాంతాల్లో లభించే వస్తుసంపదతో అరు పరిశ్రమలు స్థాపించుటకు అవకాశం వుందని ఖనిజ పరిశోధన శాఖవారు శిఫార్సు చేశారు.

ఖాండసారి పరిశ్రమ, గ్రాఫైటు పరిశ్రమ, కుమ్మరి, పింగాణీ, సిమెంటు, పెయింట్లు వార్నిషీలు, పెన్సిల్ పరిశ్రమలను స్థాపించవచ్చని శిఫార్సు చేశారు.

శ్రీ ఎన్. కృష్ణస్వామి జియాలజిస్టు "మదరాసు రాష్ట్రంలో ఆంధ్రప్రాంత ఏజన్సీ గురించిన నివేదిక" అనే సేరులో సర్వ వివరాలు ఈ వారం గెజెటులో ప్రకటించబడ్డాయి.

కాంగ్రెసు ప్రభుత్వం 1950 లో కొండజాతుల అభివృద్ధి, అభ్యుదయం నిమిత్తం దశవర్ష ప్రణాళికను తయారు చేయుటకు ఒక నిపుణుల సంఘమును నియమించింది. వారు నాలుగు జిల్లాల క్రిందవున్న 6400 చ. మైళ్లలో పర్యటించారు. గూడెం ఏజన్సీలో ఎక్కువగ సర్వే జరిగింది. ఇంత విస్తీర్ణమున్నా 1951 జనాభా లెక్కల ప్రకారం ...

... కారసంఘముల ఏర్పాటుకు గూడ ఆలోచించాలి. ఈ సహకార సంఘములే చౌకధర డిపోలుగను, భూమి తనఖా బ్యాంకులుగను వ్యవహరించవచ్చునుకాలనైతే కేవల కొండజాతులకు వ్యవసాయమే ప్రధానమైన కొండజాతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. కాఫీ తోటలు, సుగంధతోటలను పెంచుటకు వీలయిన ప్రాంతాలను మైదాన ప్రాంతం నుంచి వచ్చే విజ్ఞానం గల వారికి వదులుట మంచిది. ఇటువంటి ...

బొగ్గువున్నది లేనిదీ పరిశీలించుటకు గొంపల్లి, లోటపల్లి బుచ్చిపాలెం, స్వర్ణవారి గూడెం, వెంకటయ్య పాలెం వద్ద బోరింగ్ ఉద్రిక్త వచ్చును అని నివేదికలో తెలియజేశారు.

ఇదేగాక గ్రాఫైటు దొరికే స్థలాల జాబితాను ఇస్తూ, పెన్సిల్ పరిశ్రమను కుటీర పరిశ్రమగ ప్రారంభించవచ్చని కూడ సూచించారు.

'మలాన్ చేతిచలవ'

దక్షిణాఫ్రికా ప్రతికూలపక్ష నాయకుని విమర్శ

కేప్‌టౌన్, సెప్టెంబరు 10: దక్షిణాఫ్రికా ప్రతికూలపక్ష నాయకుడు జోహాన్స్ స్ట్రాస్ ఈ దేశ ఇక్కడ ఒక బహిరంగ సభ వేళలో ఉపన్యసిస్తూ, శ్వేతేతరుల సమస్య ఇంతై ఇంతై చివరకింత దారుణ స్వరూపం దాల్చడానికి మలాన్ ప్రభుత్వంయొక్క దుష్పరిపాలనే కారణం అని ఆరోపణ చేశారు. వచ్చే ఎన్నికలలో తమపార్టీ నెగ్గటమైతే ఈ సమస్యను ఉభయసక్షాలకు సంతృప్తికరమైనవిధంగా పరిష్కరించడానికి తాము ప్రయత్నించగలమనీ ...

యూదులకు జర్మనీ నష్టపరిహారం

ఇండియా తదితర ఆసియా దేశాలకు అమెరికా సహాయం

డెమొక్రాటిక్ అభ్యర్థి స్టీవెన్సన్ విజ్ఞప్తి

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబరు 10: ఇవ్వాళ్ళ ఇచ్చట డెమొక్రాటిక్ పార్టీ తరఫున అమెరికా విదేశాంగ నీతిని గురించి ఇచ్చిన బ్రహ్మాండమైన ఉపన్యాసంలో ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ఎడ్లాయ్ స్టీవెన్సన్ ఇండియాకు, దాని అభివృద్ధి కార్యకలాపాలలో అమెరికా చేయవలసివున్న సహాయాన్ని గూర్చి ప్రస్తావించారు. ఇండియాకు మనం సాంకేతిక సహాయం చెయ్యాలి. ఇంజనీర్లను పంపాలి. వ్యవసాయక నిపుణులను పంపాలి. ఒక్క ...

ఉత్తర ఆర్కాట్‌లో గంజి కేంద్రాలు

మదరాసు, సెప్టెంబరు 11: నైఋతి పవనాలు సకాలంలో రానందున సాగుపనులకు దెబ్బతగిలిందనీ, ఈ సందర్భంలో ఉత్తరార్కాటులో 100 గంజి కేంద్రాలు ప్రారంభించబడినవనీ, అవసరమైనచోట ప్రభుత్వం తగు సహాయం చేస్తూనే ఉన్నారనీ మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి ఎం. ఎ. మాణిక్యవేలు నాయకర్ గారు ఇవాళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కోట ముందు సత్యాగ్రహం

శాఖపట్నం నుండి మినహాయింపు

ఇందూరుకు మదరాసు నాయకుల ప్రయాణం

భారతి ఉత్సవం

ద్వారం నాయుడుగారికి ఢిల్లీ ఆంధ్రుల సన్మానం

అరబ్ రాజ్యాలకు ప్రత్యేక రక్షణామండలి

లీగ్ సమావేశంలో ఈజిప్టు మాజీ ప్రధాని మెహర్ పాషా ప్రతిపాదన

కయిరో, సెప్టెంబరు 11: అరబ్ రాజ్యాలన్నీ కలిసి, ఒక రక్షణమండలంగా, రాజకీయమండలంగా, ఆర్థిక మండలంగా ఏర్పడవలసి వున్న అవసరాన్ని గూర్చి నేడు అరబ్ లీగు కౌన్సిల్ సమావేశ ప్రారంభంలో ...

అమెరికన్ మిలిటరీ వాహనాల అటకాయింపు

క్రీడారంగం :

స్కార్‌బరో క్రికెట్ మాచ్

మొదటి ఇన్నింగ్సులో ఇండియాకు 258 పరుగులు

స్కార్‌బరో, సెప్టెం. 10: ఇండియా క్రికెట్ జట్టుకూ [illegible] క్రికెట్ జట్టుకూ నేడు ప్రారంభమైన పోటీలో ఇండియా జట్టు 258 పరుగులు తీసి మొదటి ఇన్నింగ్సు ముగించారు. తర్వాత ఆటవేళ అయిపోయే సరికి [illegible] జట్టు 6 పరుగులు తీశారు.

ఇండియా జట్టు ఈ పర్యటనలో ఆడిన ఒకటవ [illegible] క్రికెట్ పోటీలలో ఇది కడపటిది. [illegible] హజారే అద్భుతంగా బాట్ చేసి 72 పరుగులు తీసి, ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. [illegible] 15 పరుగులు అయినప్పుడు హజారే, రాయ్ బాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ కలిసి [illegible] పరుగులు చేర్చారు. రాయ్ 61 పరుగులు తీసి అవుటు అయ్యారు. హజారే అవుటు అయ్యేసరికి స్కోరు 158 పరుగులు అయింది. [illegible] రామచంద్ [illegible] స్కోరు 258 పరుగులు చేశారు.

గుంటూరు క్రికెట్ పోటీ

మాష్టరులో వర్తకుని అరెస్టు

గుంటూరుజిల్లాలో కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం

ఒంగోలు ఎన్.జీ.ఓల సంఘం

ఆంధ్ర మహాసభ సభ్యత్వం

హరి సర్వోత్తమరావుగారి విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 9: [illegible] ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి చెందిన ఈ మహాసభలో ఆంధ్రులు [illegible] సభ్యులుగాచేరి తమ వాంఛను ప్రకటించాలని ఆంధ్ర మహాసభ అధ్యక్షుడుగా [illegible] హరి సర్వోత్తమ రావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు. [illegible]

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల "సేవావారం"

ఎన్నికల పిటిషన్లు

మదరాసు, సెప్టెంబరు 10: అసెంబ్లీకి [illegible] కృష్ణారావుగారి ఎన్నిక [illegible] ప్రకాశంగారు పెట్టిన ఎలక్షన్ పిటిషన్లూ, మరి కొన్ని ఎన్నిక పిటిషనులను ఈ వారం గెజెటులో ప్రకటించారు.

లాండ్ రివిన్యూ సర్‌ఛార్జి

మదరాసు, సెప్టెంబరు 10: ల్యాండ్ రివిన్యూ సర్‌ఛార్జి బిల్లును పరిశీలించుటకు నియమించబడిన సెలెక్టుకమిటీ ఇవ్వాళ సెక్రటేరియట్‌వద్ద సమావేశమై మరికొన్ని క్లాజులను పరిశీలించి మరల అక్టోబరు 9న సమావేశమవుటకు నాయిదా పడింది. రివిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు కమిటీలకు ప్రభుత్వాలకు మధ్య సహకారం

ఇండోర్, సెప్టెంబరు 10: కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ [illegible] కాంగ్రెసు కార్యవర్గసభ్యులు ఇష్టాగోష్ఠిగా సమావేశమై, కాంగ్రెసు కమిటీలకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలకు మధ్యనున్న సమస్యలూ సాధనకు చేయవలసిన ఏర్పాట్లనుగురించి చర్చించి, స్థూలంగా కొన్ని నిర్ణయాలకు వచ్చారని తెలుస్తున్నది. [illegible]

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం బొగ్గుగనులకు నష్టమట

భూగర్భశాస్త్రపరిశోధకుని వాదం

మద్రాసు, సెప్టెంబరు 10: ఆంధ్రదేశంలోని ఏజన్సీప్రాంతాల [illegible] సంపదను పరిశీలించిన భారతప్రభుత్వ భూగర్భశాస్త్రపరిశోధకులు ఎస్. కృష్ణస్వామిగారు ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తూ గోదావరి [illegible] ప్రాంతాల రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మిస్తే [illegible] అసలు సాధ్యమా అనే శంకను వెల్లడించారు.

వారి నివేదికలో ఇలా ఉంది:— "గోదావరి జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నదీజలాలు 100కి 7 వంతులు మాత్రమే చెన్నరాష్ట్రంలో నీటిపారుదల కార్యక్రమాలకు వినియోగం అవుతున్నాయని తెలుసుకోవడం ఆశ్చర్యంగా ఉన్నది. దుమ్ముగూడెందగ్గిర మాత్రం తప్ప ఇంత పెద్దనదిపై ఈ ప్రాంతాల మరో ఆనకట్ట లేదు. [illegible] రామపాదసాగరం అనే ఎత్తయిన ప్రాజెక్టుకట్టే స్కీముఉన్నది. ఈ స్కీము అమలు [illegible] ఇంజనీరింగు సమస్యలను పరిష్కరించవలసి ఉన్నది. [illegible]

"ఇంతటి మహత్తరమైనది భద్రాచలం నుగూరు తాలూకాల నుండా ప్రవహిస్తూండగా అపరిమిత ప్రాంతాలు పాడలతోను అడవులతోను నిండి వృథాగా ఉండడం విచిత్రం. [illegible] నుగూరు, భద్రాచలం తాలూకాలను సులభంగా సాగులోకి తేవచ్చు. ఇక్కడ ఆనకట్ట కడితే హైదరాబాదులోను, బస్తరులోను కూడా కొన్ని గ్రామాలు మునిగిపో గలవు. [illegible]

ఆర్థికస్థితి బాగుపడేవరకు చిన్న చిన్న నీటిపారుదల స్కీములకు పూనుకోవడం మంచిది. నుగూరు, భద్రాచలం తాలూకాల్లో స్పెషల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈక్రింది స్కీములను దర్యాప్తుచేసి ఉన్నారు.

1. [illegible] ఉత్తరాన ఒక మైలు దూరంలో [illegible] ఆనకట్ట.
2. [illegible] గ్రామానికి తూర్పు 1½ మైళ్ళ దూరాన [illegible] ఆనకట్ట.
3. [illegible] ఆనకట్ట.
4. [illegible] గ్రామానికి తూర్పున ఒక మైలు దూరంలో ఆనకట్ట.
5. [illegible] 1½ మైళ్ళ దూరాన [illegible] ఆనకట్ట.
6. కృష్ణాపురం గ్రామానికి [illegible]

[illegible] ఆనకట్ట. (4) [illegible] నీటిపారుదల సాధ్యమని ఆభిప్రాయపడ్డారు.

(5) [illegible] మైళ్ళదూరంలో [illegible] ఆనకట్ట.

(6) [illegible] ఆనకట్ట.

(ఇ) [illegible] గ్రామం దగ్గిర ఆనకట్ట.

(ఈ) కృష్ణవరిపేట [illegible] మైలు రాయికి పశ్చిమాన అరమైలు దూరంలో ఉన్న [illegible] పెద్ద గెడ్డపైన ఆనకట్ట [illegible] ప్రాజెక్టు.

(ఉ) [illegible] గ్రామానికి ప్రస్తుత ఆనకట్టస్థలానికి 1000 అడుగుల ఎగువన [illegible] ఆనకట్ట.

(ఊ) [illegible] గ్రామానికి 8 మైలు పశ్చిమాన చిన్న గెడ్డకు ఆనకట్ట.

(ఋ) పాతాళ గెడ్డకు ఆనకట్ట.

(ౠ) [illegible] ఆనకట్ట. ఇందుకు రెండు ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నవి. 41 మైలు రాయి దగ్గిర [illegible] దగ్గిర [illegible] 14వ మైలు రాయి దగ్గిర [illegible] గండికోట ప్రాజెక్టుకట్టే ప్రతిపాదన ఈ మధ్య యోచించబడ్డది.

ముల్కీ ఆందోళన

హైదరాబాద్ హోంమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, సెప్టెంబరు 10: "అలనాడు హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో కలియడాన్ని ప్రతిఘటించిన ఆశక్తులు ప్రేరేపించినవే మొన్నటి అల్లర్లు" అని హైదరాబాదు హోంమంత్రి బిందూగారు [illegible] పత్రికాప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

[illegible] ముల్కీ ఆందోళనను [illegible] అసలు భారత రాజ్యాంగ పరిమార్గానికి అది ప్రతికూలం [illegible] ముల్కీలుకాని [illegible] తీవ్రంగా నిరసించారు.

ముల్కీ నిబంధనల పరిశీలన సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 10: ఇప్పుడున్న ముల్కీ నిబంధనలను పరిశీలించుటకు హైదరాబాదు ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తొట్టతొలిగా నేడు సమావేశమైంది. [illegible]

హైదరాబాదులో వరిసాగు పరిస్థితి

ముంగింపు తేదీ పొడిగింపు

[illegible] SRI SATYA DEV & Co., Kachiguda, Hyderabad-Dn.

కమ్యూనిస్టునాయకుల పైదౌర్జన్యం

హైదరాబాదు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 10: ఈ నెల 6వ తేదీనాడు [illegible] కమ్యూనిస్టునాయకులు రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్యగార్లపై జరిగిన దౌర్జన్యాన్ని గురించి హైదరాబాదు ప్రభుత్వంవారు నేడొక ప్రకటన చేశారు.

ఈ దౌర్జన్యం చేసినవారు మొత్తం 20 మంది అనీ, అందులోవున్న కొంగ్రెసు కార్యకర్త ఒక్కడేననీ, మిగిలిన అందరూ విద్యార్థులనీ ఆ ప్రకటనలో ఉంది.

"స్థానిక పోలీసులు వకాలంలో జాగ్రత్తపడి, ఆ 20 మందినీ అరెస్టుచేసి, వారిపై ఆయా సెక్షనుల మేరకు కేసులు పెట్టారు. విద్యార్థులు చేసిన ఘర్షణలపట్టి పి. డి. ఎఫ్. మీద కౌంటర్ చార్జీలుకూడా దాఖలు చేయబడ్డాయి." అని కూడా అందులో ఉంది.

నారాయణరెడ్డి, సుందరయ్యగార్లకు ఆస్పత్రియందు చికిత్స ఇప్పించి [illegible] ఆ ప్రకటన తెలుపుతున్నది.

[illegible] ఎన్నికల ప్రచారం యథావిధి [illegible] ప్రభుత్వంవారు తమ ప్రకటనలో తెలియజేశారు.

అల్లర్లసందర్భంగా మరికొన్ని అరెస్టులు

హైదరాబాదు, సెప్టెంబరు 10: ఈ నెల 4వ తేదీనాడు అఫ్జల్‌గంజ్ పోలీసుస్టేషనువద్ద పోలీసు [illegible] నిప్పుపెట్టిన సందర్భంలో 20 మంది అరెస్టుచేయబడినారు. ఆ ముందురోజు ప్రతాపగిర్జీ కోఠీవద్ద ముఖ్యమంత్రి కారును తగలబెట్టిన సందర్భంగా మరి 8 మందిని కస్టడీలోకి తీసుకోవడమయింది.

మరొక సంపాదకుని అరెస్టు

హైదరాబాదు, సెప్టెం 9: ఇటీవల అల్లర్ల సందర్భంలో 'ప్రతాప్' అనే మరొక ఉర్దూ పత్రిక సంపాదకుడు యస్. గుప్తగారుకూడా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టయినారు.

పెద్ద మునగాలలో కాంగ్రెసుకు విజయం

పి. డి. యఫ్. అభ్యర్థి ఓటమి

హైదరాబాదు, సెప్టెంబరు 10: పెద్ద మునగాల నియోజకవర్గంనుంచి హైదరాబాదు శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో 960 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ. వెంకటరామారావుగారు గెలిచారు. ఆయనకు 11,806 వోట్లూ, ఆయనతో పోటీచేసిన పి. డి. యఫ్. అభ్యర్థి దేవులపల్లి వెంకటేశ్వరరావుగారికి (అజ్ఞాతవాసం చేస్తున్న ప్రముఖ కమ్యూనిస్టు) 10,846 వోట్లూ వచ్చాయి.

ఈ ఉప ఎన్నికలో మొత్తంమీద రమారమి నూటికి 44 వొప్పున వోట్లు పడ్డాయి. ఉప ఎన్నికలు జరిగిన అయిదు స్థానాలపైకీ ఇప్పటికి కాంగ్రెసుకు 2, పి. డి. యఫ్. కు 2 లభించాయి. ఇంకా ఒకస్థానం ఫలితం తెలియవలసివుంది.

కసువర్తి వరలక్ష్మమ్మగార్కి సన్మానం

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 11.

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటవరకు 1-కి ఎక్స్ఛేంజీ పెట్టుబడితో సహా రు. 12 12-0 పెట్టుబంగారు తులం 92.0.0 మూన బంగారు 90.8-0 సీమవెండి తులం 100. (రెడీ) 162.8-0 వెండి తులం 1-1.11.0

వేరుశెనగ: (పవులు 1-కి ఎక్స్ఛేంజి పెడన్ - పెట్టుబడితో సహా)

పెద్దనములు	రు.	157-0-0
"కడిరి"	రు.	10.-0-0

వేరుశెనగనూనె ఎక్స్‌పెల్లర్ ఆలో [illegible]

(501 పౌ.) రెడి రు. విల్లరధర		320 3-2
కొంకాయ నూనె (37½ వీశలు) గం		
ఆంబుమార్కు	రు.	29.8.9
ఎం ఎస్. (బ్రాండ్ రహి)	రు.	29-8-9
వి ఎస్. ఆర్. (బ్రాండు	రు.	29.8-9
ఎస్. ..	రు.	29 4.9
ఎ. ..	రు.	29-4-9

ఆముదం

500 వీశలు గం [illegible]

తిరువత్తూరు"	రు	375-0-0
వరసారావుపేట"		[illegible]

పంచదార

పుగలూర్	రు	88-0-0
పాములకోట	రు.	89-4-0
వ్యారి	రు.	87-2-10
కిరిఖాది	రు.	91-0-0
ఉయ్యూరు	రు.	91-0-0

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బయ్యగారి వంకలేకం.)

హైద్రాబాద్, సెప్టెంబరు 11:

బంగారం తు. 1-కి	106-0-0
వెండి 100 తు.	138-0-0
పసుపు పల్లా	38-58
పెసలు	58-0-0-60-0-0
కందులు	52-0-0, 57-0-0
మినుములు	62-0-0-64-0-0
బంకలు	55-0-0-57-0-0
ఉలవలు	39-40-0-0
కందిపప్పు పెద్దది	74-77
కందిపప్పు చిన్నది	78-81
పెసరపప్పు	86-88-0-0
మినపపప్పు	88-89
సేరుశెనగపప్పు	
ఆముదాలు	72-0-0
చింతపండు	65-78-0-0
మిర్చి	65-0-0, 105-0-0
కుసుములు	52-0-0 55-0-0
ధనియాలు	11-0-0-12-0-0
ఆవాలు	12-0-0-12-8-0

ఉల్లిగడ్డలు	24-0-0 26-0 0
నువ్వులు	90-105-0. 0

స్టాండర్డు మోటార్ ప్రాడక్ట్సు ఆఫ్ ఇండియా లిమిటెడ్.

భారత ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఈ నెల 5వ తేదీన వండలూరులోని స్టాండర్డు మోటార్ ప్రాడక్ట్సు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఫ్యాక్టరీని సందర్శించారు. వారికి కంపెనీ డిప్యూటీ ఛైర్మను శ్రీ కె. గోపాలకృష్ణగారును, కార్యదర్శి శ్రీ ఆర్. వి. ఆర్. తాతాచారిగారును స్వాగత మిచ్చి, ఫ్యాక్టరీ అంతటను చూపించారు. శ్రీ కృష్ణమాచారిగారు కార్లను పను కూర్చు స్థానమును, విభాగములను తయారుచేయు మెషీన్ షాపును తనిఖీ చేయుచు, ఫ్యాక్టరీలో గంటసేపు గడిపారు. కంపెనీవారి ప్రొడక్టులలో ఒకటైన ఫెర్గూసన్ ట్రాక్టర్లు పనిచేసే విధాన్ని వారికి చూపారు. శ్రీ కృష్ణమాచారిగారు ఒక ట్రాక్టరును స్వయముగా నడిపి చూచారు.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు

దావా నెం. 3602/1952.

వాది : యల్. వెంకటకృష్ణన్, ప్రొప్రయిటర్, [illegible]

ప్రతివాది : స్వదేశీ ఇండస్ట్రియల్ కంపెనీ, [illegible] బజారు, [illegible]

విక్రయించబడిన సరకుల నిమిత్తం రావలసిన రు. 81/-న్ని అందుల కగు ఖర్చులున్ను [illegible] 15-9-52 ఉ. 11 గంటలకు [illegible] ఈ నోటీసు మూలకముగా తెలిసికొనగోరడమయినది.

జి. వెంకటేశ్వర్లు, వాది ఆడ్వకేటు.

నగలు - అమ్మకము

క్రింద [illegible] నగలను, ఆ యా నగల ఎదురుగా తెలుపబడిన వారు పాట తేదీకి ముందుగా [illegible] 14—9—52 తేది ఆదివారము [illegible] 8-30 గంటలకు [illegible] నగలను తాకట్టు పెట్టుకొనిన వారగు మద్రాసు [illegible] శాశ్వత నిధి లిమిటెడ్ వారు వేలములో విక్రయించెదరు.

ఆభరణము.	తాకట్టుదారు.	తాకట్టు తేది
1. ఒక జత బంగారు [illegible]	[illegible]	2-8-1948
2. ఒక జత బంగారు [illegible]	డిటో	8-4-1948
3. ఒక జత బంగారు [illegible]	డిటో	11-8-1948
4. [illegible]	[illegible]	14-8-1951

ఎస్టేటు అమ్మకము

1 పూర్తిగా డాబా చేయబడి, పై అంతస్తులతో చక్కగా కట్టబడిన బంగళా – సంపూర్ణముగా ఎలెక్ట్రిక్ వసతులతోను, 8 విడివిడి విలువ గల టానరీలతోను, కార్మికుల నివాస వసతులతోను, "రోషక్ టానరీస్" అను పేరు గలదియు, ఫుల్కా పూరు, బిక రాక్ (మసి రాబాద్) "రషాటో మహల్" థియేటరు సమీపమున, హైదరాబాద్ (దక్కన్) లో మునిసిపల్ [illegible] 'ఏ' బ్లాకు నం 9 [illegible] 4 సంటల భూమి [illegible] 6 ఎకరాల 25 సంటల ఖాళీ జాగా [illegible] రోడ్డు ప్రక్కగా నున్నదియున్నూ-

2 విలువ గల [illegible] టానరీ ఫ్యాక్టరీ, అనేక కార్మికుల వసతి గృహములు, [illegible] ఆఫీసు [illegible] రోడ్డు ప్రక్కగా నున్నదియు, [illegible] ఎకరాల 35 సంటల భూమిమీద కట్టబడి [illegible] టానరీ అను పేరు గలదియు, [illegible], హైదరాబాద్ (దక్కన్) [illegible] నున్నదియున్నూ-

1952 సం॥ సెప్టెంబరు 20-వ తేదీ శనివారము నం. 1, ఉదయం 10-30 గంటలకు, నం. 2 సాయంత్రం 4 గంటలకున్నూ సదరు టానరీ యున్న స్థలము వద్దనే రోషక్ యూ. యం. ఏ. కరీమ్ ఉమ్మర్ & కంపెనీవారి జాయింటు రిసీవర్లు ఉత్తరువులపై గాలీ & కంపెనీ గవర్నమెంటు ఆక్షనర్లు, 87 5, ఎస్ప్లనేడ్, మద్రాసు-1 వారిచే బహిరంగ వేలములో విక్రయించబడును. పూర్తి వివరములు గల వేలము నోటీసులు పంచిపెట్టబడుచున్నవి. వీనిని ఆక్షనర్ల వద్ద కూడా పొందవచ్చును.

దక్షిణ రైల్వే.

నోటీసు

తిరుమల సీల్ బోట్ ఏజెన్సీ ప్రారంభము

10-9-1952 తేదీనుండి తిరుమల సీల్ బోట్ ఏజెన్సీ అను పేరుతో ఒక బోట్ ఏజెన్సీ తిరుమల కొండ [illegible] ప్రారంభించబడును. [illegible]

[illegible]

యస్. ఆర్. కృష్ణస్వామి అయ్యర్, చీఫ్ కమర్షియల్ మేనేజరు, 9-9-52 మద్రాసు.

Edited Printed & Published by S. Haribhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

రాయలసీమలో కరవు పరిస్థితి

ప్రభుత్వానికి ఐక్యక్షామనివారణ సంఘ సూచనలు

విజయవాడ, సెప్టెంబరు 8: ఆంధ్ర రాష్ట్ర ఐక్యక్షామనివారణసంఘంవారు యీ నెల 7 వ తేదీన యిక్కడ గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షత సమావేశమై "రాయలసీమ జిల్లాలలోనూ, గుంటూరు నెల్లూరు జిల్లాలలోను క్షామపరిస్థితులు యేమాత్రము ఉపశమింపలేదని, తక్షణం యీ దిగువ పనులు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

1. వృద్ధులకు, బాలబాలికలకే గాక నిరుద్యోగులైన వయోజనుల కందరికి కూడా గంజిపోయించాలి. అవసరమున్న గ్రామాలన్నింటిలో గంజి కేంద్రాలు నెలకొల్పాలి. 2. జీవన భృతి అప్పులు తక్కావి అప్పులు విరివిగా మంజూరుచేసి రు. 50/-కు తక్కువ లేకుండా యివ్వాలి. ఎద్దుల అప్పులను వెంటనే మంజూరు చేయాలి. 3. పనులు లేనివారికి పనులు కల్పించుటకై మైనరు యిరిగేషన్ పనులు, రోడ్డుపనులు విరివిగా ప్రారంభించాలి. కంట్రాక్టుపద్ధతిని రద్దుచేసి ప్రభుత్వమే పనులు నిర్వహించాలి. 4. అంటు వ్యాధులనివారణకు సంచార వైద్యశాలలు విరివిగా ఏర్పాటు చేయాలి. 5. రాష్ట్ర ఐక్యక్షామ నివారణ కమిటీవారు యితర సంఘములు కొనసాగించే కార్యక్రమంలో ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి.

క్షామపీడిత ప్రాంతములో అవసర మనుచోట్ల నివారణ ఏర్పాటు చేయుటకై ఐక్యక్షామనివారణసంఘ నిధినుంచి రు. 3000 లు మంజూరు చేస్తూ ఈ సొమ్ము పంపకము విషయమై ఈ సంఘ కోశాధిపతి, కార్యదర్శులకు సంపూర్ణాధికార మీయడమైనది.

ప్రభుత్వానికి రైతుసంఘ నాయకుల సూచనలు

విజయవాడ, సెప్టెంబరు 8: ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ అధ్యక్ష, కార్యదర్శులు కడియాల గోపాలరావు, వై. వి. కృష్ణారావుగారలు, రాయలసీమ జిల్లాలలో క్షామపరిస్థితులు నానాటికి దుర్భర మారుతున్నప్పటికీ ప్రభుత్వం చాలా అశ్రద్ధ చూపుతున్నదని, ఈ నెల వర్షాలవల్ల పరిస్థితి చక్కబడిందనే అభిప్రాయంతో కరవు నివారణపనులు ఆపివేసి, గంజికేంద్రాలు మూసివేయించి, ప్రజల ప్రాణాలతో "చెలగాటం" ఆడుతున్నదని విమర్శిస్తూ, సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు: ప్రభుత్వం తక్షణం యీ చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

"అవసర మున్నచోట్లలో గంజికేంద్రాలు తెరవాలి; జీవన భృతి, బుణాలు, తక్కావి అప్పులు విరివిగా మంజూరు చేయాలి. దీనికి కావలసిన ప్రత్యేక సిబ్బందిని నియమించాలి. మైనరు యిరిగేషన్ పనులు విరివిగా ప్రారంభించాలి. ప్రతి గ్రామానికి మంచినీటివసతును ఏర్పర్చాలి. అంటువ్యాధుల నివారణకు సంచారవైద్యశాలలను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఐక్య క్షామనివారణ సంఘమునకు పూర్తి సహకార మివ్వాలి."

చైనారష్యాల సహాయం

భారత ప్రభుత్వానికి ఆంధ్ర ఐక్య క్షామనివారణసంఘవిజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 10: ఆంధ్ర రాష్ట్ర ఐక్యక్షామనివారణ సంఘ కార్యదర్శులు [illegible]

[illegible]

రాయచోటి తాలూకాలో క్షామ తీవ్రత

వై. ఆదినారాయణరెడ్డి గారి ప్రకటన

కడప, సెప్టెంబరు 8: రాయచోటి [illegible]

[illegible]

కంభం తాలూకాలో కరువు పరిస్థితులు

'గోరంతలు కొండంతలుగా ప్రచారం జరుగుతున్నది'

కర్నూలుజిల్లా కలెక్టరు విమర్శ

కంభం సెప్టెంబరు 8: ఈ తాలూకా క్షామ పరిస్థితులను స్వయంగా చూచి, ప్రభుత్వానికి నివేదించుటకు, కర్నూలు జిల్లా కలెక్టరు పి. సూర్యనారాయణరావుగారు, యిటీవల యిక్కడికి వచ్చారు. మావిలేఖరి కలెక్టరును కలుసుకొని తాలూకాలో కరవు పరిస్థితులు ఎలా ఉన్నవని అడుగగా, "ఆకలియాత్రలని, ఆకలిచావులని, యీ తాలూకాలో అసలు పరిస్థితి కంటె ప్రచారం మాత్రం అత్యధికంగా జరుగుతున్నది. పరిస్థితులు స్వయంగా చూచి ప్రభుత్వానికి నివేదించుటకుగాను వచ్చాను. నేను చూసిన కొన్ని ప్రాంతాలలో పైరు వేశారు. యింతవరకు సరియైన వర్షాలు లేనందున రైతులు ఆందోళన పడుతున్నమాట నిజమే. అయితే యింకా వర్షాలు పడే రోజులు ముందున్నవి. యిప్పుడే కరవు వచ్చి పడిందని భావించరాదని విలేఖరితో అన్నారు. మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ: కూలీలకు పనులు దొరకటం లేదని ప్రచారం జరుగుతున్నది. ఒక ప్రక్క యిలాంటి ప్రచారం జరుగుతున్నా మరోప్రక్క కంట్రాక్టర్లు కూలీలు దొరకటం లేదని అంటున్నారు. పని ఉన్నచోటుకు వెళ్లి పొట్టపోసుకోవడానికి ప్రయత్నించరు. ముఖ్యంగా తుంగభద్ర వద్ద కావలసినంత పని ఉన్నది" అని అన్నారు.

ప్రభుత్వం పనులు చూసేటప్పటికే వేలకొలదికూలీలను పంపితే మన కమ్యూనిస్టులు అంటున్నారు గదా? అని ప్రశ్నించగా "వారు ఆందోళన చేయడమే వారి వంతుగా భావిస్తారు. అయినా వారు పంపుతామనే కూలీలు గ్రామాన్ని వదలకుండా, బంధుజనానికి పూరి వదిలిపంలో పను లుంటే చేస్తారు. కాని పనులున్న తావులకు పోరు. ఇలా అందరికీ ఉన్న చోటనే పనులు చూపాలంటే ఏ ప్రభుత్వానికీ చేతకాదు"

ఆకలియాత్రల విషయం చెబుతూ "ఈ యాత్రలు ప్రజలలో పలుకుబడి సంపాదించుకొనుటకు రాజకీయపార్టీల వారు ఉపయోగించుకుంటారు. ప్రజల్లో తమ పలుకుబడి ఎక్కడ దెబ్బతింటుందోనని, మరి నాడు యింకోపార్టీ రెండు వేలమందితో ఆకలి యాత్ర నడుపుతారు. ఈ ఆందోళన పరులు, పల్లెలకు వెళ్లి కలెక్టరుగారు వస్తున్నారు గింజలు యిస్తారు రండి అని చెప్పగా ప్రజలు పోగవుతారు. ప్రజల ప్రాణాలను కాపాడుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. కాని, ఆందోళనే ప్రధానంగా పెట్టుకొన్న యిలాంటి యాత్రలవల్ల ప్రజలకు మేలు చేకూరకపోగా, నష్టం వాటిల్లుతుంది" అని కలెక్టరు గారు హెచ్చరించారు.

కంభం తాలూకా చోళ్ళ కడుమజర మిట్టభూమి పల్లెలో ఒకరు, గిద్దలూరు దగ్గర మున్గురు, ఆకలితో చనిపోయారని ఒక పత్రిక ప్రకటించిన సంగతి వారి దృష్టికి తేగా, యిది అబద్ధమని చెప్పారు.

ఇక్కడినుంచి ఎర్రజొన్నలు నెల్లూరు గుంటూరుజిల్లాలకు వ్యాపారస్థులకు ఎగుమతి చేస్తున్నారు. ధరలు పెరిగి పోతాయని ప్రజలు భయపడుతున్నారని మిరేమైనా చర్య తీసుకొంటారా అని అడుగగా, ధరలు పెరుగుతాయనే భయం అనవసరం. [illegible]

[illegible]

శ్రీకాకుళం తాలూకాలో చౌకడిపోలు

తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

శ్రీకాకుళం, సెప్టెంబరు 8: ఈ తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిన్న నిక్కవ కనిమెట్ల జగన్నాథాచార్యులగారి అధ్యక్షతను జరిగింది. ఈ తాలూకాలో ధరలు రోజురోజుకూ పెరుగుతున్నవనీ, కావున అహారకొరత ఏర్పడిన ప్రదేశములలో చౌకడిపోలు పెట్టించాలనీ, ధరలు సక్రమముగా వుండునట్లు చూడాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కరవు ప్రమాదం

గౌతు లచ్చన్నగారి ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 8: ఇటీవల శ్రీకాకుళంజిల్లాలో పర్యటించి వచ్చిన గౌతు లచ్చన్నగారు ఆ జిల్లాలో పరిస్థితులు దుర్భరంగా ఉన్నవని హెచ్చరిస్తూ యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"నేను జిల్లా ప్రతినోట పరిస్థితి కటువుగా ఉన్నట్లు ప్రజలు తెలియజేశారు. ముఖ్యంగా ఏ పూరు [illegible] [illegible] తాలూకాలో చేటివరకు [illegible] [illegible] కొన్ని తోటలుంచి నీటికిగూడా కరవుగా ఉన్నది. మరి తిన తాలూకాలో గూడా యిప్పటిప్పుడే నాట్లు వేస్తున్నారు. ఇప్పుడు వర్షం పడినా, నాట్లు వేయడానికి వాడగూడా లేదు. విశేషంగా చూచినా క్షామ ప్రమాదం తప్పవట్టున్నది."

కనుక ప్రభుత్వం, పరిస్థితులు చేయిదాటుకమునుపే శ్రద్ధ వహించడం అవసరం. ఇప్పటికైనా, ఆలోచనలో ఉన్న బాహుదా, మహేంద్రతనయా, నాగావళి వంశధార, జంఝావతి, సువర్ణముఖి మొదలైన నదులపైన, కాలువలపైనా మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టించాలి. అసలే వానలు లేక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటే, గోదావరి వర్తకులువచ్చి ఉన్న ధాన్యం యావత్తు కొని ఎగుమతి చేస్తున్నందున, ధరలు పెరిగి జనసామాన్యానికి ఆహారధాన్యాలు అందుబాటులో లేవు. ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వఉన్న ధాన్యం పాడైపోతున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే, 2 వేల జనాభాగల ప్రతిగ్రామాల్లో చౌకడిపోలు పెట్టించి పేదలను ఆదుకోవాలి.

అమలాపురంలో ఎలెక్ట్రిసిటీ సప్లయి

మధ్యలో ఆపివేసినందుకు పురపాలకసంఘం నిరసన

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, సెప్టెంబరు 8: ఈ పూరిలో ఎలెక్ట్రిక్ లైట్లు వేయటము, ఇళ్లకు ఎలెక్ట్రిసిటీ కనెక్షన్లు ఇవ్వడము ఉన్నట్టుండి, మధ్యలో ఆపివేస్తూ ఎలెక్ట్రిసిటీశాఖ చీఫ్ ఇంజనీరు ఉత్తరువు చేశారు. దానికి తీవ్రఅధిక్షేపణ తెలుపుతూ పురపాలకసంఘం వారు 5-న సమావేశమై తీర్మానించారు.

చైర్మన్ కుడుపూడి సూర్యనారాయణ (ఎం. ఎల్. సి.) గారి అధ్యక్షతను జరిగిన సమావేశానికి మొత్తం 16 సరిలో 8 మంది సభ్యులు మాత్రమే హాజరైనారు. కమిషనరు టి. సత్యనారాయణగారుకూడా హాజరైనారు. [illegible]

[illegible]

విజయవాడ పురపాలక సంఘ ఎన్నికలు

33 స్థానాలకు 278 నామినేషన్ పత్రాలు

విజయవాడ, సెప్టెం 8: ఈ పురపాలకసంఘ ఎన్నికలకు మొత్తం 278 నామినేషను పత్రాలు దాఖలు అయినవి. 36 స్థానాలలో 33 స్థానాలకు మాత్రం యిప్పుడు నామినేషనులు స్వీకరించారు. మొత్తం 145 మంది నామినేషనులు దాఖలు చేశారు. ఈ సాయంత్రం 5 గంటలతో నామినేషనులు తీసుకోవడం పూర్తి అయింది.

విజయవాడ మునిసిపల్ ఎన్నికలో ద్యోగి నామినేషనులు తీసుకొనరాదని నిషేధిస్తూ విజయవాడ అడిషనలు జిల్లా మున్సబుగారు సెప్టెంబరు 4 న యింజంక్షను జారీచేసిన సంగతి, 1, 7, 14 వార్డులు మినహా మిగతా వార్డుల విషయంలో దానిని ఉపసంహరిస్తూ ఉత్తర్వు చేయడమును, ఆ మర్నాడు మిగిలిన మూడు వార్డుల విషయంలోగూడ యింజంక్షనును ఉపసంహరించటంపాఠకులకు విదితమే.

ఇందువల్ల 1,7, 14 వార్డులకు నామినేషనులు [illegible]

[illegible]

ప్రస్తుతము నామినేషన్లుస్వీకరించిన 33 సీట్లకుపోటీవున్నది. నామినేషనులు దాఖలు చేసినవారిలో తెన్నేటి చలపతిరావు, (పురపాలక సంఘాధ్యక్షుడు) డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తి, (పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు), టి. వెంకటేశ్వర్లు, (పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి) వచ్చిపులుసు వెంకట సుబ్బారావు (విజయవాడ క్లాత్ డీలర్సు ఎసోసియేషను) పోతిన గణపతిరావు పాత్రుడుగార్లు మొదలగువారు కలరు. చలపతిరావుగారు యీ ఎన్నికలలో పోటీచేయనని యిటీవల ప్రకటించారు. యిప్పుడు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారట. కాంగ్రెసు తరఫున అన్ని వార్డులలోను పోటీచేస్తున్నారు. కమ్యూనిస్టులు 28 వార్డులలోను, ప్రజాసోషలిస్టుపార్టీ 22 వార్డులలోను పోటీచేస్తున్నారు. రేపు ఉదయం నామినేషనుల పరిశీలన జరుగుతుంది.

తెనాలి పురపాలక సంఘ ఎన్నికలు

పోటీలేకుండా యిద్దరి ఎన్నిక

తెనాలి, సెప్టెంబరు 10: ఈ పురపాలక సంఘం 13 వ వార్డు జనరల్ స్థానమునకు చినరావూరు గ్రామ మునసబు ఎస్. ఎల్. నారాయణగారు, రిజర్వుస్థానమునకు రావూరి మంగమ్మగారు పోటీలేకుండా ఎన్నికైనారు ఈ యిద్దరు స్వతంత్ర అభ్యర్థులు.

ఒంగోలు

ఈ పురపాలక సంఘంలోని 18 వార్డుల తాలూకు 20 స్థానములకు 85 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటింప బడెను. సుమారు 15 సంవత్సరముల నుండి చైర్మన్ పని చేస్తున్న ధారాగోపాలశాస్త్రి గారు, కవున్సిలరుగా ఉంటున్న డా॥ రాఘవాచార్యులుగారు నామినేషన్ల దాఖలు చేయకపోవడం ప్రజలకు ఆశ్చర్యం కల్గింది.

11 వ తేదీ ఉపసంహరణలు జరిగిన తరువాత, నికర జాబితా ప్రకటింపబడును. కమ్యూనిస్టుపార్టీ తరఫున కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులను కొందరిని, పార్టీ బలపర్చింది.

భీమవరంలో సత్యాగ్రహం

కోర్టుధిక్కారం నేరమునకు యిద్దరు స్త్రీలకు శిక్ష

భీమవరం, సెప్టెంబరు 8: [illegible]

[illegible]

కోర్టులో గోల చేసినందుకు శిక్ష

[illegible]

కృషికార్ లోక్ పార్టీ కార్యాలయం

[illegible]

తెలుగు జిల్లాలకు వేరే పోస్టల్ సర్కిల్ కావాలి

ఒంగోలు సభలో ప్రసంగాలు

ఒంగోలు, సెప్టెంబరు 8: తెలుగు జిల్లాలు 12 కి వేరే పోస్టల్, టెలిగ్రాఫ్ సర్కిల్ ఏర్పాటుచేయడం అవసరమని స్థానిక న్యాయవాది నాయని నరసింహారావు నాయుడు గారు నిన్న జరిగిన ఒక బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఈ పూరి లంలితపాలా సిబ్బందిసంఘం ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. కార్యదర్శి ఎం. సీతారామయ్యగారు తమ సంఘానికి రాజకీయాలతో సంబంధమేమీ లేదనీ, తమ లక్ష్యం తమ పరిస్థితులు బాగుపరచు కొనడమేననీ అన్నారు. మద్రాస్ ఎన్. జీ. ఓ. ల సంఘానికి పూర్వం అధ్యక్షుడుగా వుండిన శ్రీ. జగదీశ అయ్యరు ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు తృప్తికరంగా వుండాలన్నారు. ఉద్యోగులు నిగ్రహంతో గౌరవంగా, అవినీతికి స్థానం లేకుండా ప్రవర్తించాలన్నారు. అధ్యక్షుడు ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలు [illegible]

[illegible]

రేడియో

శనివారం, సెప్టెంబరు 13 వతేదీ

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వార్తలు; 7-15 మద్రాసు (బి)వలె; 8-0 ఆంగ్లమున వార్తలు;

మ॥ 1-0 మద్రాసు (బి)వలె; 1-30 మద్రాసు (ఎ)వలె; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 4 వనితావాణి.

సా 5-30 సరస్వతుల వెంకట రావు (గాత్రం) 5-50 శ్రీ. లక్ష్మీనారాయణ శాస్త్రి వయొలిన్, 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, 6-20 శ్రోతల ఉత్తరాలు, 6-30 గ్రామ స్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, పరుసవేది (రూపకం) 7-30 కల్పలత (రి) 8 సరస్వతుల వెంకటరావు (గాత్రం) 8-30 శ్రీ. లక్ష్మీనారాయణశాస్త్రి వయొలిన్, 9 ఆంగ్లమున వా॥ 9-15 గీత మంజరి (రి) మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥ 7-30 తిరువల్లూర్ విజయ రాఘవన్ (గాత్రం) 8 ఆంగ్లమున వా॥

మ 1 మహిళా మండలి, 1-30 గీత మంజరి (రి) 1-40 హిందీ లో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 మదరాసు (బి) వలె, 2-15 ఎస్. రామచంద్రన్ (గాత్రం) 2-45 గానమంజరి (రి)4 మదరాసు (బి)వలె.

సా॥ 5-30 రుక్మిణీ అరకప్పన్ వీణ. 6 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-20 కారదాశంకర్. 7 తిరుప్పరళే నుండి పాటలు. 7-15 తమిళమున వార్తలు. 7-30 పుస్తక విమర్శనము (తమిళం). 7-45 టి. ఆర్. మహాలింగం (వేణువు) 9 ఆంగ్లమున వార్తలు. 9-15 గ్రంథ సమీక్ష (ఆంగ్లం). 9-30 (బి) వలె. 10 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు. 7-15 ఉదయగానం (రి). 7-30 బాలానందం. 8 మద్రాసు (ఎ) వలె.

మ॥ 1 గీతమాలిక (రి). 1-38 ఆంగ్లమున వార్తలు. 1-40 గీతమంజరి (రి). [illegible]

[illegible]